# సాగరహారానికి స్ఫూర్తినిచ్చిన సంఘటన ఏది?




**128. తెలంగాణ రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమైన కార్యక్రమాలు జతపరచండి.**

ఎ. రాస్తారోకోలు 1. 2011, మార్చి 1
బి. వంటావార్పు 2. 2011, జూన్ 19
సి. పల్లె పల్లె పట్టాలపైకి 3. 2011, జనవరి 17
డి. మిలియన్ మార్చ్ 4. 2011, మార్చి 10
ఎ) ఎ-1, బి-2, సి-3, డి-4
బి) ఎ-4, బి-2, సి-3, డి-1
సి) ఎ-1, బి-4, సి-3, డి-2
డి) ఎ-3, బి-2, సి-1, డి-4

**జవాబు - డి**

**వివరణ** - రాస్తారోకోలు - 2011, జనవరి 17
వంటావార్పు 2011, జూన్ 19
పల్లె పల్లె పట్టాలపైకి - 2011, మార్చి 1
మిలియన్ మార్చ్ - 2011, మార్చి 10

**129. తెలంగాణ రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమైన కార్యక్రమాలు జతపరచండి.**

ఎ. సకలజనుల సమ్మె 1. 2013, మార్చి 21
బి. సాగరహారం 2. 2012, సెప్టెంబర్ 30
సి. సమరదీక్ష 3. 2013, జనవరి 27, 28
డి. సడక్ బంద్ 4. 2011, సెప్టెంబర్ 13
ఎ) ఎ-1, బి-2, సి-3, డి-4
బి) ఎ-4, బి-2, సి-3, డి-1
సి) ఎ-1, బి-4, సి-3, డి-2
డి) ఎ-3, బి-2, సి-1, డి-4 **జవాబు: బి**

**వివరణ** : సకలజనుల సమ్మె - 2011, సెప్టెంబర్ 13
సాగరహారం - 2012 సెప్టెంబర్ 30
సమరదీక్ష - 2013 జనవరి 27, 28
సడక్ బంద్ - 2011, సెప్టెంబర్ 13

**130. జతపరచండి.**

ఎ. సడక్ బంద్ 1. 2013, మార్చి 21
బి. సంసద్ యాత్ర 2. 2013, ఏప్రిల్ 29, 30
సి. చలో అసెంబ్లీ 3. 2013, జూన్ 14
డి. సకలజనుల భేరి 4. 2013, సెప్టెంబర్ 29
ఎ) ఎ-1, బి-2, సి-3, డి-4
బి) ఎ-4, బి-2, సి-3, డి-1
సి) ఎ-1, బి-4, సి-3, డి-2
డి) ఎ-3, బి-2, సి-1, డి-4

**జవాబు - ఎ**

**వివరణ** -
సడక్ బంద్ - 2013, మార్చి 21
సంసద్ యాత్ర - 2013, ఏప్రిల్ 29, 30
చలో అసెంబ్లీ - 2013, జూన్ 14
సకలజనుల భేరి - 2013, సెప్టెంబర్ 29

**131. 2011, ఫిబ్రవరి 12న తెలంగాణ రాజకీయ జేఏసీ సహాయనిరాకరణ ఉద్యమ షెడ్యూల్ ప్రకటించిన కార్యక్రమాలు జతపరచండి.**

ఎ. 2011, ఫిబ్రవరి 13 1. గ్రామ గ్రామానా చాటింపులు
బి. 2011, ఫ్రిబవరి 14 2. నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీ
సి. 2011, ఫ్రిబవరి 15 3. జైల్ భరో కార్యక్రమం
డి. 2011, ఫిబ్రవరి 16 4. కాంగ్రెస్, టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేల ఇంటిముందు సమ్మె
ఎ) ఎ-1, బి-2, సి-3, డి-4 బి) ఎ-4, బి-2, సి-3, డి-1
సి) ఎ-1, బి-4, సి-3, డి-2 డి) ఎ-3, బి-2, సి-1, డి-4 జవాబు :ఎ

వివరణ :
2011, ఫిబ్రవరి 13 - గ్రామ గ్రామానా చాటింపులు
2011, ఫ్రిబవరి 14 - నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీ
2011, ఫ్రిబవరి 15 - జైల్ భరో కార్యక్రమం
2011, ఫిబ్రవరి 16 - కాంగ్రెస్, టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేల ఇంటిముందు సమ్మె

**132. 2011, ఫిబ్రవరి 12న తెలంగాణ రాజకీయ జేఏసీ సహాయనిరాకరణ ఉద్యమ షెడ్యూల్ ప్రకటించిన కార్యక్రమాలు జతపరచండి.**

ఎ. 2011, ఫిబ్రవరి 17 1. సహాయనిరాకరణ ప్రారంభం
బి. 2011, ఫిబ్రవరి 18 2. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్
సి. 2011, ఫిబ్రవరి 19 3. వాక్ ఫర్ తెలంగాణ పేరుతో రాస్తారోకో, నేషనల్ హైవే-9 దిగ్బంధం
డి. 2011, ఫిబ్రవరి 19 4. సార్వత్రిక సమ్మె - బంద్ ప్రభావం
ఎ) ఎ-1, బి-2, సి-3, డి-4 బి) ఎ-4, బి-2, సి-3, డి-1
సి) ఎ-1, బి-4, సి-3, డి-2 డి) ఎ-3, బి-2, సి-1, డి-4 **జవాబు : ఎ**

**వివరణ :**
2011, ఫిబ్రవరి 17 - సహాయనిరాకరణ ప్రారంభం
2011, ఫిబ్రవరి 18 - కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్
2011, ఫిబ్రవరి 19 - వాక్ ఫర్ తెలంగాణ పేరుతో రాస్తారోకో, నేషనల్ హైవే-9 దిగ్బంధం
2011, ఫిబ్రవరి 19- సార్వత్రిక సమ్మె - బంద్ ప్రభావం

**133. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 2011, సెప్టెంబర్ 22న ఖమ్మం పోరుగర్జన కార్యక్రమాన్ని సీపీఐ న్యూడెమాక్రసీ పార్టీ నిర్వహించింది
2. 2011, అక్టోబర్ 11న తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ** : 2011, సెప్టెంబర్ 22న ఖమ్మం పోరుగర్జన కార్యక్రమాన్ని సీపీఐ న్యూడెమాక్రసీ పార్టీ నిర్వహించింది
2011, అక్టోబర్ 2న తెలంగాణ విషయంలో కేంద్రం అశ్రద్ధ ధోరణిని నిరసిస్తూ తెలంగాణ రాజకీయ జేఏసీ భాగస్వామ్య పక్షాలు ఢిల్లీలోని మౌన దీక్షను చేపట్టారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణలో ఊరంతా ఉపవాస కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ జిల్లాలోని ముప్పారం గ్రామంలో ప్రజలు ఊరంతా ఉపవాసం అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ గ్రామప్రజలు ఈ కార్యక్రమానికి రోజంతా ఉపవాసం అని పేరుపెట్టారు.
2011, అక్టోబర్ 11న తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు

**134. సకల జనుల సమ్మె ఎన్ని రోజులు జరిగింది?**

ఎ. 42 బి. 45 సి. 48 డి. 43

**జవాబు : ఎ**

**వివరణ** : ప్రజలు పెద్ద ఎత్తున అసౌకర్యానికి గురవడం, ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం వల్ల ఉద్యోగ సంఘాలు, రాజకీయ జేఏసీ నాయకులు సకల జనుల సమ్మెను విరమించుటకు నిర్ణయించారు. ప్రభుత్వంతో చర్చలు జరిపారు. చర్చల అనంతరం 2011, అక్టోబర్ 24న సకల జనుల సమ్మె విరమించారు. 42 రోజులపాటు జరిగిన సకల జనుల సమ్మె నిరాటకంగా, విజయవంతంగా సాగింది.

**135. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. కార్యక్రమానికి సాగరహారం పేరును మల్లేపల్లి లక్ష్మయ్య సూచించాడు
2. సాగరహారానికి స్ఫూర్తినిచ్చిన సంఘటన 2012, సెప్టెంబర్ 16న కరీంనగర్ పట్టణంలో జరిగిన కవాతు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ** : 35 సంవత్సరాలు ఈజిప్టుని పాలించిన హోస్నీ ముబారక్ ప్రభుత్వాన్ని కూలదోసి 'ప్రజా ప్రభుత్వం'ను ప్రజలు ఏర్పరిచారు. ఇదే స్ఫూర్తితో సాగరహారాన్ని హుస్సేన్ సాగర్ వద్ద ఉన్న నెక్లెస్ రోడ్‌పై నిర్వహించడానికి జేఏసీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సాగరహారం పేరును మల్లేపల్లి లక్ష్మయ్య సూచించారు. సాగరహారానికి స్ఫూర్తినిచ్చిన సంఘటన 2012, సెప్టెంబర్ 16న కరీంనగర్ పట్టణంలో జరిగిన కవాతు. తెలంగాణ మార్చ్ రాష్ట్ర సాధన ఉద్యమంలో విజయాన్ని సాధించే చివరి ఆయుధం కావాలి. ఇది శత్రువులకు యుద్ధాన్ని తలపించే విధంగా కనిపించాలి.
2012, సెప్టెంబర్ 27న రాష్ట్ర డీజీపీని కలిసి జేఏసీ నాయకులు సాగరహారం కార్యక్రమానికి అనుమతి కోరారు. 2012, సెప్టెంబర్ 29న గణేశ్ నిమజ్జనం సందర్భంగా, 2012 అక్టోబర్ 1న అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సు ఉంది. కాబట్టి డీజీపీ సాగరహారం నిర్వహణకు అనుమతి నిరాకరించారు. సాగరహారానికి అనుమతిని ఇప్పించడానికి జానారెడ్డి, సబిత ఇంద్రారెడ్డి, బసవరాజు సారయ్య తదితరులు ప్రయత్నించారు. సాగరహారం నిర్వహణ అనుమతి కోసం జస్టిస్ సర్దార్ అలీఖాన్, చుక్కా రామయ్య, సీ హెచ్ హనుమంతు రావు మధ్యవర్తిత్వం వహించారు.
ఎలాంటి హింసాయుత సంఘటనలు జరగవని తెలంగాణ రాజకీయ జేఏసీ ప్రభుత్వానికి లిఖిత పూర్వక హామీ ఇచ్చారు. 2012, సెప్టెంబర్ 30న మధ్యాహ్నం 3 గంటల నుంచి 7 గంటల వరకు సాగరహారం నిర్వహణకు అనుమతి లభించింది.

**136. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 2013, జనవరి 27, 28న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ దగ్గర సమర దీక్ష జరిగింది
2. సమర దీక్ష కేసీఆర్ చేసిన నినాదం కాంగ్రెస్ కో ఖతం కరో - తెలంగాణ హాసిల్ కరో

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ** - సమర దీక్ష
2013, జనవరి 27, 28న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ దగ్గర 36 గంటల సమర దీక్ష జరిగింది. ఈ దీక్షకు మద్దతు తెలపడానికి వచ్చిన కేకే వినోద్, పొన్నం ప్రభాకర్‌లపై ఉద్యమకారులు దాడి చేశారు. జనవరి 28న సమరదీక్షను ఉద్దేశిస్తూ కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చేసిన నినాదం కాంగ్రెస్ కో ఖతం కరో - తెలంగాణ హాసిల్ కరో

సడక్ బంద్
2013, మార్చి 21న అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి రాజకీయ జేఏసీ సడక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 44వ నంబర్ జాతీయ రహదారిని శంషాబాద్ నుంచి అలంపూర్ వరకు రోడ్డు దిగ్బంధం చేశారు.

**137. తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా కేంద్రంపై ఒత్తిడి పెంచే లక్ష్యంతో తెలంగాణ రాజకీయ జేఏసీ సంసద్ యాత్ర - ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో చేపట్టింది?**

ఎ. 2013 బి. 2014
సి. 2011 డి. 2012 **జవాబు : ఎ**

**వివరణ** : సంసద్ యాత్ర
తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా కేంద్రంపై ఒత్తిడి పెంచే లక్ష్యంతో తెలంగాణ జేఏసీ సంసద్ యాత్ర - చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ యాత్ర 2013, ఏప్రిల్ 29, 30 తేదీల్లో రెండురోజులు జంతర్ మంతర్ దగ్గర రాజకీయ జేఏసీ నిర్వహించింది. సంసద్ యాత్ర - చలో ఢిల్లీ కోసం 2013, ఏప్రిల్ 27 సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక రైలుకు తెలంగాణ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు.
2013, ఏప్రిల్ 29న తెలంగాణ సత్యాగ్రహ దీక్ష ప్రారంభమైంది. ఈ సత్యాగ్రహ దీక్షను మెయిన్‌స్ట్రీమ్ పత్రిక సంపాదకులు సుమీత్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ దీక్షకు సుష్మాస్వరాజ్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రం వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడితే దానికి బీజేపీ మద్దతు ఉంటుందని ప్రకటించింది. ఈ దీక్షలో కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న ఆందోళనకు కేంద్రం స్పందించని పక్షంలో లక్షలాది మందితో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు. 2013, జూన్ 28న సీమాంధ్రలో ఆత్మీయ యాత్ర పేరుతో కృష్ణా జిల్లా నుంచి విశాఖపట్నం వరకు నమస్తే తెలంగాణ పత్రిక ఆధ్వర్యంలో యాత్ర సాగింది.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



### విద్య, ఉద్యోగ సమాచారం

**సీరియస్ ఫ్రాడ్‌లో...**

**న్యూఢిల్లీలోని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 43
- పోస్టులు: అడిషనల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్, సీనియర్ ప్రాసిక్యూటర్ తదితరాలు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 1
- వెబ్‌సైట్: www.mca.gov.in

**ఐసర్‌లో...**

**బరంపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: కెమికల్ సైన్సెస్, ఎర్త్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్/ కంప్యూటర్ సైన్సెస్, బయలాజికల్ సైన్సెస్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 11
- వెబ్‌సైట్: https://iiserbpr.ac.in

**ఎన్‌సీఆర్ఏలో....**

**నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రోఫిజిక్స్ (ఎన్‌సీఆర్ఏ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 33
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, ల్యాబొరేటరీ అసిస్టెంట్, ట్రేడ్స్‌మ్యాన్, క్లర్క్, డ్రైవర్, కుక్, సెక్యూరిటీ గార్డ్, వర్క్ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 21
- వెబ్‌సైట్: http://www.ncra.tifr.res.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: ఇండియన్ పాలిటీ, పోటీపరీక్షల ప్రత్యేం కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ప్రపంచంలోని అతిపెద్ద అవరోధ బిత్తిక ఎక్కడ ఉంది?




**1. మృదువైన శిలలు నీటి ప్రవాహం వల్ల క్రమక్షయానికి గురికావడంతో ఏర్పడే నదీ భూస్వరూపం ఏది?**
ఎ) కాస్కేడ్ బి) వీవనలు
సి) జలపాతాలు డి) గార్జ్

**2. కింది నది భూస్వరూపాలు ఏ దశలో ఏర్పాడుతాయో గుర్తించండి.**
1. మొనాడనాక్స్ ఎ. బాల దశ
2. డెల్టాలు బి. వృద్ధ దశ
3. అక్స్‌బౌ సరస్సులు సి. యవ్వన దశ
4. గార్జ్
ఎ) 1-బి, 2-బి, 3-సి, 4-ఎ
బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-బి
సి) 1-బి, 2-ఎ, 3-సి, 4-ఎ
డి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**3. యవ్వన దశలో నదులు ఏర్పరిచే భూస్వరూపాలను గుర్తించండి.**
1. పాయింట్ బార్లు 2. స్పర్స్
3. దీపవక్రతలు
4. కుంభాకార బిలాలు
5.జలపాతాలు 6. వీవనలు
ఎ) 6, 5, 1, 2 బి) 4, 5
సి) 1, 3, 6, 2 డి) 1, 6, 3, 2, 5

**4. బాల్యదశలో నదులు ఏర్పరిచే భూస్వరూపాలు గుర్తించండి.**
1. అగాధ దరి
2. కుంభాకార బిలాలు
3. కాస్కేడ్ 4. గార్జ్
5. వీవనలు 6. మొనాడనాక్స్
ఎ) 2, 4, 3, 1 బి) 4, 5, 6
సి) 5, 6 డి) 3, 2, 4, 6

**5. నది ప్రవాహక్రమంలో యవ్వన దశలో ఏర్పడే లక్షణాలను గుర్తించండి.**
1. నది యవ్వన దశలో వాలు తక్కువగా ఉండటం వల్ల ప్రవాహ వేగం తగ్గుతుంది
2. ఈ దశలో ఉపనదులు కలవడం వల్ల నీటి పరిమాణం పెరుగుతుంది
3. యవ్వన దశలో రవాణా నిక్షేపణ, క్రమక్షయ ప్రధానంగా ఉంటుంది
4. యవ్వన దశలో అధోముఖ కోత కంటే ప్రక్క కోత ఎక్కువగా ఉండి వివిధ రకాల భూస్వరూపాల ఏర్పాటుకు కారణం అవుతాయి
ఎ) 1, 4, 3 బి) 3, 2, 4, 1
సి) 4, 3, 2 డి) పైవేవీ కావు

**6. వృద్ధ దశలో నదులు ఏర్పరిచే ప్రధాన భూస్వరూపాలు గుర్తించండి.**
1. డెల్టాలు 2. పెనిప్లేన్
3. ఎస్టూరిస్ 4. స్పర్స్
5. సహజ లోయలు 6. శాండ్ బార్స్
7. నదీ పాయలు
ఎ) 6, 1, 2, 3, 4 బి) 2, 1, 6, 7
సి) 5, 6, 3, 2, 7
డి) 1, 2, 3, 4, 5, 6

**7. భూ భౌతిక చరిత్రలో ఏ మహాయుగాలకు మంచుమహాయుగం అని పేరుంది?**
1. ప్లీస్టోసిన్ 2. హోలోసిన్
3. మీసోజోయిక్ 4. సెలియోజోయిక్
ఎ) 1, 2, 3 బి) 2, 3
సి) 1, 2 డి) 3, 4

**8. హిమాని క్రమక్షయం వల్ల ఏర్పడే భూస్వరూపాలను గుర్తించండి.**
1. లంబమైన దారులు
2. ఎరేట్ (డౌట్)
3. ఫియార్డ్స్ (డౌట్)
4. డ్రప్లిన్ (డౌట్)
5. కెటిల్ రంధ్రాలు
ఎ) 2, 1, 3, 4 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 3 డి) 4, 5

**9. రోచ్ మౌంటైన్స్ అంటే?**
ఎ) హిమాని నదాల వల్ల బండరాళ్లు ఒక పక్క గుండ్రంగా, మరోవైపు పగుళ్లు, గారలతో అస్తవ్యస్తంగా ఏర్పాటయిన భూస్వరూపాలు
బి) హిమగర్తాల మధ్యనున్న పదునైన చాకు వంటి భూస్వరూపం
సి) మూడు నాలుగు హిమగర్తలు ఒక పర్వత శిఖరం ఆవరించి ఉన్న హిమాని నద భూస్వరూపం
డి) పైవేవీ కావు

**10. ఫియార్డ్స్ కింది వాటిలో ఏ భూస్వరూపానికి చెందినది?**
ఎ) నది భూస్వరూపాలు
బి) పవన భూస్వరూపాలు
సి) హిమాని నద భూస్వరూపాలు
డి) ఎడారి భూస్వరూపాలు

**11. కింది వాటిలో పవన క్రమక్షయం వల్ల ఏర్పడిన భూస్వరూపాలను గుర్తించండి.**
1. వెంటిఫాక్ట్స్ 2. స్టోన్ లాటిస్
3. సూది స్వరూపాలు 4. రెగ్
5. జ్యుగెన్
ఎ) 1, 3, 2, 4 బి) 1, 2, 3, 5, 4
సి) 5, 4, 3, 2 డి) పైవేవీ కావు

**12. పవనక్రమక్షయంలో ఏర్పడే అత్యంత అందమైన భూస్వరూపం ఏది?**
ఎ) హమడా బి) స్టోన్ లాటిస్
సి) జ్యుగెన్ డి) యార్డాంగ్స్

**13. జతపరచండి.**

| భూస్వరూపం | వివరణ |
|---|---|
| 1. హమడాలు | ఎ. ఎడారి ప్రాంతంలో ఉండే రాతి మైదానాలు |
| 2. కుక్కగొడుగుశిలలు | బి. శిల కింది భాగం పవన క్రమక్షయానికి లోనవడం వల్ల ఏర్పడినవి |
| 3. ఇన్సల్ బర్గ్ | సి. క్రమక్షయానికి లోనుకాని కఠిన శిలలు |
| 4. బార్చన్స్ | డి. అర్ధచంద్రాకారంలో ఉన్న రెండు కొమ్ములు గల ఇసుక దిబ్బలు |

**పైవాటిలో సరిగా జత చేసిన అంశాలను గుర్తించండి.**
ఎ) 2 బి) 3 సి) 4 డి) 1

**14. కింది వాటిలో పవన నిక్షేపణ వల్ల ఏర్పడే భూస్వరూపాలను గుర్తించండి.**
1. సైఫ్ 2. ప్రయాలు
3. బజడాలు 4. లోమోస్
5. బార్కన్లు 6. ఇన్సల్‌బర్గ్
7. ఏకాంతర్
ఎ) 3, 4, 2, 1, 5, 7
బి) 3, 1, 4, 7, 6
సి) 5, 3, 4, 2, 1 డి) 6, 7

**15. దక్షిణార్ధ గోళంలో పెద్ద ఎడారిని గుర్తించండి.**
ఎ) సహార
బి) గ్రేట్ ఆస్ట్రేలియా
సి) కలహారి డి) తక్లామకాన్

**16. ఎడారి ప్రాంతంలో అంతర్భూమి జల ఉపరితలంపైకి వచ్చేలా ఇసుక కొట్టుకపోవడం వల్ల ఏర్పడే భూస్వరూపం?**
ఎ) ఒయాసిస్ బి) భూజలపాతం
సి) లాపీలు డి) కార్స్ట్ (karst)

**17. ఆర్టిఫిషియల్ కేవ్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఉన్నాయి?**
ఎ) చీమకుర్తి
బి) ద్వారక తిరుమల
సి) చిత్తూరు డి) కడప

**18. కార్బొనిక్ ఆమ్లం సున్నపురాయిపై రసాయన చర్య ఫలితంగా ఏర్పడే భూ స్వరూపాలను ఏమంటారు?**
ఎ) కార్స్ట్ (karst) బి) లాపీలు
సి) టెర్రారోస్సా డి) డొలైన్

**19. భూగర్భ జలాల ద్రావణీకరణ చర్యల వల్ల సున్నపు రాళ్లు చాలా వరకు కరిగి పోవడం వల్ల ఏర్పడే భూగర్భ జల భూస్వరూపాలను గుర్తించండి.**
ఎ) సహజ వారధి బి) గుహలు
సి) కార్స్ట్ (karst) నిక్షేపాలు
డి) కాలిక్

**20. హమ్, మొనడనాక్స్, ఇన్సల్‌బర్గ్, సీ స్టాక్స్ భూస్వరూపాల్లో సాధారణంగా కనిపించే లక్షణం?**
ఎ) క్రమక్షయానికి గురికాని కఠిన శిలలు
బి) నదిక్రమక్షయం వల్ల ఏర్పడే భూస్వరూపాలు
సి) పవన నిక్షేపన వల్ల ఏర్పడే భూస్వరూపాలు
డి) భూగర్భ జల రసాయనిక చర్యల వల్ల ఏర్పడే భూస్వరూపాలు

**21. ఆంధ్రప్రదేశ్‌లోని బొర్రా గుహల్లో కనిపించే గుహాంతర స్వరూపాలు ఏవి?**
ఎ) పిల్లర్స్ బి) బొగ్గునిక్షేపాలు
సి) హమ్ డి) జియోడ్

**22. స్వరూపాలను, వివరణల్లో సరైన జతలను గుర్తించండి.**
1. హమ్ - క్రమక్షయానికి లోనుకాని కఠిన శిలలు
2. స్టాలక్ టైట్ - గుహల పై కప్పును ఆనుకొని ఏర్పడే స్వరూపం
3. జ్యూగేన్ - మృదువైన శిలలపై కఠిన శిలలు బల్లలుగా విస్తరించి ఉండటం
4. స్టాలక్ మైట్ - గుహాంతర్భాగంలో ఉపరితలంపై నిక్షేపించబడిన పుట్టలా ఏర్పడిన స్వరూపం
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

**23. లాగూన్స్ కింది వాటిలో వేటి వల్ల ఏర్పడుతాయి?**
ఎ) సముద్ర భూస్వరూపాలు
బి) పవన భూస్వరూపాలు
సి) నదీ భూస్వరూపాలు
డి) భూగర్భ భూస్వరూపాలు

**24. కింది వాటిలో సముద్ర భూస్వరూపాలను గుర్తించండి.**
1. కోవలు 2. హరివాణాలు
3. షోల్స్ 4. అటాల్
5. బొగ్గు నిక్షేపాలు 6. కార్స్ట్ మైదానాలు
ఎ) 6, 5, 3, 2, 1 బి) 3, 4, 1, 2,
సి) 1, 2, 3, 4, 6 డి) 3, 4, 2, 1

**25. సముద్రంలో ఉన్న కొన్ని కొండలు తరంగాల తాకిడికి, భూ భౌతిక, రసాయిన చర్యలకు క్రమక్షయానికి లోనైన తర్వాత మిగిలి ఉన్న కఠిన శిలలకు ఉన్న పేరు?**
ఎ) చిమ్నీలు బి) ఓషియన్ క్లిఫ్
సి) సీ స్టాక్స్ డి) షోల్స్

**26. ప్రపంచంలోని అతిపెద్ద అవరోధ బిత్తిక ఎక్కడ ఉంది?**
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిల్యాండ్
సి) వెస్టిండీస్ డి) మెక్సికో

**27. ఏ రకమైన జీవులు ప్రవాళ బిత్తికలుగా మారుతాయి?**
ఎ) ఆర్థోపాడ బి) ఇఖైనోడర్మేట
సి) మొలస్కా డి) సిలెంటరేట

**28. ప్రవాళబిత్తికలకు సంబంధించి కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**
1. దక్షిణ 30 డిగ్రీల అక్షాంశం, ఉత్తరాన 30 డిగ్రీల అక్షాంశం మధ్యలో ఉంటాయి
2. ప్రవాళబిత్తికలు సముద్ర మట్టానికి 40 నుంచి 50 మీటర్లలోపలకు మాత్రమే పెరుగుతాయి
3. వీటి మనుగడకు కనీసం 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అవసరం
4. భారతదేశంలో ప్రవాళ బిత్తికలు పుల్లివాసల్, రామేశ్వరం, పంచాన్ మొదలైన ద్వీపాల్లో విస్తరించి ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 2, 3, 4 డి) పైవేవీ కావు

**29. సముద్రభాగంలో సిలెంటరేట వర్గానికి చెందిన మృతజీవుల సంచయం వల్ల ఏర్పడిన సముద్ర భూస్వరూపాలను ఏమని పిలుస్తారు?**
1. అటాల్ 2. టుంబోలు
3. ప్రవాళబిత్తికలు
4. తీరాంచల బిత్తికలు
ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 3, 4 డి) పైవేవీకావు

**30. కింది వాటిలో సముద్ర నిక్షేపణ భూస్వరూపాలను గుర్తించండి.**
1. అఖాతాలు 2. సముద్రగుహలు
3. బీచ్‌లు 4. తీరాంచల బిత్తికలు
5. తరంగ సోపానాలు
ఎ) 3, 2, 1, 5 బి) 4, 3
సి) 3, 4, 2 డి) 4, 5, 3, 2, 1

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.సి | 2. ఎ | 3. సి | 4. ఎ |
| 5.బి | 6. బి | 7. సి | 8. సి |
| 9.ఎ | 10. సి | 11.బి | 12.డి |
| 13.సి | 14. సి | 15.బి | 16.ఎ |
| 17.బి | 18. ఎ | 19.బి | 20.ఎ |
| 21.ఎ | 22.డి | 23.ఎ | 24.బి |
| 25. సి | 26.ఎ | 27.డి | 28.సి |
| 29. సి | 30.బి | | |

## ఓషనోగ్రఫీ

**1. కింది వాటిలో సముద్ర ప్రవాహాలను నిర్దేశించే అంశాలను గుర్తించండి.**
1. లవణీయత 2. ఉష్ణోగ్రత
3. భూభ్రమణం
4. వాతావరణ పీడనం
5. పవనాలు 6. రుతువుల్లో తేడాలు
ఎ) 1, 2, 3, 4 బి) 4, 5, 1, 6
సి) 6, 4, 5, 3, 2, 1
డి) పైవేవీ కావు

**2. కింది వాటిలో ఏ సముద్ర ప్రవాహం వల్ల 1912లో టైటానిక్ షిప్ న్యూఫౌండ్ ల్యాండ్ వద్ద ప్రమాదానికి గురైంది?**
ఎ) సార్గోసా బి) ఫాక్‌లాండ్
సి) లెబ్రడర్ డి) బహమాస్

**3. అట్లాంటిక్ మహాసముద్ర ప్రవాహాల్లో అన్నిటికంటే పెద్ద సముద్ర ప్రవాహం ఏది?**
ఎ) లెబ్రడర్ బి) గల్ఫ్‌స్ట్రీమ్
సి) సార్గోస డి) బెంగుల

**4. కింది వాటిలో పసిఫిక్ మహాసముద్ర ప్రవాహం కానిది?**
1. పెరు 2. కాలిఫోర్నియా
3. కురెయిల్ 4. కరెబియన్
5. బ్రెజిల్
ఎ) 5, 4 బి) 1, 2, 3, 4
సి) 1, 2, 3, 4, 5 డి) పైవేవీ కావు

**5. బెంగుల ప్రవాహం ఒక ?**
1. బెంగుల ప్రవాహం ఉత్తరం నుంచి దక్షిణ దిశలో ప్రవహిస్తుంది
2. బెంగుల ప్రవాహం ఒక ఉష్ణ ప్రవాహం
3. బెంగుల ప్రవాహం ఉత్తర భూమధ్య శాఖలో కలుస్తుంది
ఎ) 1, 2, 3 బి) 2, 3
సి) 1, 3 డి) పైవేవీ కావు

**జవాబులు**

| | | |
|---|---|---|
| 1. సి | 2. సి | 3. బి |
| 4. ఎ | 5. డి | |

**ఎం.ప్రవీణ్ కుమార్**
విషయనిపుణులు
హైదరాబాద్

